తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
3 ఫిబ్రవరి 2026



# మెట్రో ఫేజ్ -2పై అయోమాయం

## త్రిశంకుస్వర్గం కేంద్రం గ్రీన్ సిగ్నల్

- రూ.24,269 కోట్లతో 76.4 కి.మీ విస్తరణ దెబ్బతిన్నది
- కేంద్రం 18 శాతం వాటా ఇవ్వకుండా ఆలస్యం
- జైకా నిధులు కూడా కేంద్ర పూచిక లేకుండా రావడం కష్టం
- ఏపీ, బెంగళూరుకు నిధులు.. తెలంగాణకు నిర్లక్ష్యం
- బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించకపోవడం విమర్శలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 02 (జనం సాక్షి) :**
హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కీలకమైన మెట్రో ఫేజ్-2 పనులపై నీలినీడలు కమ్ముకున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఫేజ్-2ను పార్ట్ ఏ, పార్ట్ బిగా చేపట్టాలని డీపీఆర్‌లు సిద్ధం చేశారు. పార్ట్ ఏలో 76.4 కిలోమీటర్ల విస్తరణకు రూ.24,269 కోట్ల వ్యయంతో డీపీఆర్‌లు సిద్ధం చేసి కేంద్ర ఆమోదం కోసం పంపారు.

ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం (రూ.7,313 కోట్లు), కేంద్రం 18 శాతం (రూ.4,230 కోట్లు) వాటా చెల్లించాలని ప్రతిపాదించారు. మరో 48 శాతం నిధులను బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాల ద్వారా సమకూర్చుకోవాలి. 4 శాతం నిధులను పీపీపీ విధానంలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అయితే కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో పరిస్థితి త్రిశంకుస్వర్గంలో పడింది.

ప్రతిష్టాత్మక మెట్రో విస్తరణకు సంబంధించి రెండు డీపీఆర్‌లు కేంద్రానికి చేరిన తర్వాత 19 నెలలుగా ఆమోదం రాకుండా ఉంది. ఏపీ, లఖనౌ, బెంగళూరు మెట్రోలకు నిధులు కేటాయించిన కేంద్రం హైదరాబాద్ మెట్రోను పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణపై కేంద్రం కక్ష్య కడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రంగా ఉండగా ప్రజా ప్రతినిధులు మెట్రోకు కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు కనీసం ప్రశ్నించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.


సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల ఎంపీ స్థానాల్లో బీజేపీ పాగా వేసినా ఈ ప్రాజెక్టులు ఈ మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల్లోనే ప్రధానంగా విస్తరించినా ఏ బీజేపీ ఎంపీ కూడా పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించలేదు. మేడ్చల్ మెట్రో సాధన సమితి పార్టీలకతీతంగా ఎంపీలను కలిసి గోడు వినిపించినా ఫలితం లేదు. ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్) ఎన్‌వీఎస్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు.

ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉండటంతో ఖజానా ఖాళీగా ఉంది. సంక్షేమ పథకాలు, ఉద్యోగుల వేతనాలకు కూడా కష్టంగా ఉండగా మెట్రోకు రుణాలు సమకూర్చడం కష్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. జైకా నిధులు కేంద్ర పూచిక లేకుండా రావడం కష్టమని చర్చ సాగుతోంది. పార్ట్ ఏకు దిక్కులేదు, పార్ట్ బీ (ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట, మేడ్చల్)కు మరో రూ.30 వేల కోట్లు కావాలి. మొత్తంగా కేంద్ర నిర్లక్ష్యం, రాష్ట్ర ఆర్థిక సమస్యలతో మెట్రో ఫేజ్-2 పనులు త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు.



# అక్రమార్కులపై ఉక్కుపాదం

- సహజ వనరుల దోపిడి పై చర్యలు
- వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లాలో అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. కేవలం జనవరి నెలలోనే వివిధ అక్రమ కార్యకలాపాలకు సంబంధించి మొత్తం 22 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో వెల్లడించారు. సహజ వనరుల దోపిడీని అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 14 ట్రాక్టర్లపై, నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని తరలిస్తున్న ఒక ట్రాక్టరుపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేశారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలపై 4 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద ఒక కేసు. కల్తీ ఆహార పదార్థాల విక్రయదారులపై ఒక కేసు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి ఒక కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో అక్రమ కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.




# బైరామల్ గూడ ఫ్లైఓవర్ బ్రిడ్జికి దివంగత ఆకుల రమేష్ గౌడ్ పేరును పెట్టాలి

## బొంగు వెంకటేష్ గౌడ్





**హయత్ నగర్, ఫిబ్రవరి 02 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అవిభాజ్య కర్మన్ ఘట్ డివిజన్ నుండి లింగోజిగూడ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆఫిసియల్ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ గౌడ్ అని అన్నారు. లింగోజిగూడ డివిజన్ కు జరిగిన కార్పొరేటర్ ఎన్నికలలో మాజీ కౌన్సిలర్ ఎల్బీనగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత ఆకుల రమేష్ గౌడ్ కార్పొరేటర్ గా ఎన్నిక కావడం జరిగిందని, ఆయన ప్రమాణ స్వీకారం చేయకుండానే కరోనా సమయంలో ఆరోగ్యం సహకరించక అకాల మరణం చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణంతో డివిజన్ ఖాళీ అయిందని, ఆయన దశదినకర్మ రోజున ఈ డివిజన్ కు ఉప ఎన్నిక గనుక వస్తే ఇక్కడ ఎవరిని పోటీలో పెట్టొద్దు వారి కుటుంబశీ నుండి ఒకరికి అవకాశం ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకుందాము అని, అందులో నేనే మొదటి సంతకం చేస్తాను అని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కానీ మాట మార్చి వక్రబుద్ధితో నాకు వచ్చిన అవకాశాన్ని ఎందుకు వదులుకుంటానని చెప్పి టీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కుమ్మక్కై ఇక్కడ మీరు అభ్యర్థిని పెట్టొద్దు నాకు ఎన్నికలలో సహకరించాలి అని గురు శిష్యులు, సుధీర్ రెడ్డిని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వేడుకున్నాడని వారు తెలిపారు. సుధీర్ రెడ్డి కేటీఆర్ తో మాట్లాడి లింగోజిగూడ డివిజన్ కు జరిగే ఉప ఎన్నికలలో అభ్యర్థిని పెట్టకుండానే ధర్పల్లి రాజశేఖర్ రెడ్డికి బయట నుండి మద్దతు ఇచ్చి ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యారని వారు అన్నారు.

సీనియర్ నాయకులు దివంగత ఆకుల రమేష్ గౌడ్ కుమారుడు ఆకుల అఖిల్ గౌడ్ బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలబడితే అది చూసి ఓర్వలేని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఎలాగైనా ఓడగొట్టాలని సుధీర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు చేతులు కలిపి అఖిల్ గౌడ్ ను ఓడగొట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఏకైక కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి 2023న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక బీసి బిడ్డ మధు యాష్కిగౌడ్ ను కూడా దగ్గరుండి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఓడ కొట్టాడు అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తిగా విశ్వసిస్తుంది. ఎల్బీనగర్ నియోజకవర్గం లో బీసీలు అంటే గిట్టదు బీసీ నాయకత్వము బలపడుతుంటే ఓర్చుకోలేడు. అందుకనే కావాలని బైరామల్ గూడ ఫ్లైఓవర్ కు ఆకుల రమేష్ గౌడు పేరు పెడితే బీసీలు రాజకీయంగా ఏకమవుతారు సంఘటితమవుతారని, దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరు పెట్టాలని జిహెచ్ఎంసి లో లెటర్ పెట్టాడు. నీ పార్టీ వేరు ఆయన పార్టీ వేరు అయినప్పటికీ నీకులం ఆస్తిత్వం కాపాడటం కోసం ఇంత దిగజారుతావా అని వారు దుయ్యబాట్టారు.
ఇది నీ రాజకీయ జీవిత సమాధికి పరాకాష్ట అని వారు అన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్, కట్టేదాన్ డివిజన్ పరిధిలోని ఉడం గడ్డ, పల్లె చెరువు బస్తీలలో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. బస్తీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రైనేజీ లైన్ల పునరుద్ధరణ, నిరంతర తాగునీటి సరఫరా, కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, వీధిదీపాల ఏర్పాటు, అలాగే స్మశాన వాటికల్లో కనీస సౌకర్యాల కల్పనపై ఆయన దృష్టి సారించారు. ఎమ్మెల్యే వెంట అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య సహా వివిధ శాఖల అధికారులతో గుర్తించిన సమస్యలకు తక్షణమే ప్రణాళికలు రూపొందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత లో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ టీ ప్రేమ్ గౌడ్ టి సంతోష్ గౌడ్ బస్తీ పెద్దలు యాదయ్య అర్జున్ హరి చరణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ పిఎస్ పరిధిలో బాలుడు అదృశ్యం



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** పెద్దషాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఏళ్ల బాలుడు జర్పుల జస్వంత్ అదృశ్యమైన ఘటన నమోదైం ది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమకుల గ్రామం మేకలబండ తండాకు చెందిన జస్వంత్ జనవరి 31న సాయంత్రం డెకరేషన్ పనికి సిటీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. ఆ రాత్రి నుంచి అతని మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. బంధువుల ఇళ్లలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. అతని ఎత్తు 4.5 అడుగులు, చామనఛాయ రంగు, తెలుపు చొక్కా, నలుపు ప్యాంటు ధరించి ఉన్నాడు. తెలుగు, హిందీ, లంబాడీ భాషలు మాట్లాడగల డు. ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ

**అబ్దుల్లాపూర్మేట్, ఫిబ్రవరి 2(జనంసాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడు తూ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు యాజమాన్యాన్ని ప్రశ్నించే హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, కనీస వేతనం కోరే హక్కు కూడా లేకుండా చేస్తూ, మొత్తం కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తుల చెంతకు అప్పగించే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రమాదేవి, సుహాసిని, జమున, అండాలు, శివకుమార్ పాల్గొన్నారు.



# హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులు

- ఇంటెలిజెన్స్ ఫండమెంటల్స్ అండ్ ఎంప్లాయ బిలిటీ స్కిల్స్
- స్పోకెన్ ఇంగ్లిష్ బేసిక్స్ సర్టిఫికేట్ కోర్సు
- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు



**హయత్ నగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లిష్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్, తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఫండమెంటల్స్ అండ్ ఎంప్లాయబిలిటీ స్కిల్స్ సర్టిఫికేట్ కోర్సును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సురేష్ బాబు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పయనీరింగ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు అత్యాధునిక ఆర్టిఫిషి యల్ ఇంటలిజెన్స్ నైపుణ్యాలను అందించి, వారి ఉద్యోగ యోగ్యతను పెంచే లక్ష్యంతో ఉందని వారు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో ఏఐ విద్య ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. కోర్సు పాఠ్యాంశంలో ఏఐ బేసిక్స్, మెషిన్ లర్నింగ్, ఆచరణాత్మక అనువర్తనాలు, కమ్యూనికేషన్, సమస్య-పరిష్కార నైపుణ్యాలు ఉన్నాయి. 21వ శతాబ్దంలో ఏఐ సాక్షరత ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, మ్యాజిక్ బస్ ప్రతినిధులు ఎం. భరత్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమ ధోరణులు, ఉద్యోగ అవకాశాలపై అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థులు ఏఐని అన్వేషించడం, వృత్తి అవకాశాలను పెంచుకోవడం గురించి ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ చొరవ ఏఐ విద్యను హ్యూమానిటీస్‌తో సమగ్రపరచడంలో కొత్త వృత్తి మార్గాలను తెరచేందుకు ఒక ముఖ్యమైన దశగా నిలుస్తుందని వారు తెలియజేశారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్‌తో సహకారం పరిశ్రమ నైపుణ్యాన్ని తెస్తుంది, కోర్సును చాలా సంబంధితంగా, ప్రభావవంతంగా చేస్తుంది. కోర్సు త్వరలో ప్రారంభం కానుంది, విద్యార్థులు ఏఐ ప్రపంచంలోకి ప్రవేశించడానికి, నైపుణ్యాలను పెంచుకోవడానికి అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

**స్పోకెన్ ఇంగ్లిష్ బేసిక్స్ సర్టిఫికేట్ కోర్సు**

కళాశాలలోని ఇంగ్లిష్ విభాగం, లేక్వాష్ ఫౌండేషన్స్ సహకారంతో స్పోకెన్ ఇంగ్లిష్ బేసిక్స్ సర్టిఫికేట్ కోర్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను మాట్లాడే ఇంగ్లిష్‌లో విశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో ఈ చొరవ తీసుకోబడిందనివారు అన్నారు. ఈ కోర్సులో ఉచ్చారణ, పదజాలం నిర్మాణం, సంభాషణ నైపుణ్యాలతో సహా మాట్లాడే ఇంగ్లిష్ ముఖ్యమైన అంశాలు ఉన్నాయని, ఇంటరాక్టివ్ సెషన్లు, ఆచరణాత్మక, వ్యాయామాలు విద్యార్థులు తమ పటిష్టత, ఖచ్చితత్వాన్ని మెరుగు పరచడంలో సహాయపడ్డాయని వారు తెలిపారు. ఇంగ్లిష్ మాట్లాడడంలో విద్యార్థులు విశ్వాసాన్ని పొందడం, ఉచ్చారణను మెరుగుపరచడం, మెరుగైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను పొందడం కీలక ఫలితాలను ఇస్తాయని వారు తెలియజేశారు. లేక్వాష్ భాగస్వామ్యం భాషా శిక్షణలో నైపుణ్యాన్ని తెచ్చిందని, కోర్సును అత్యంత ప్రభావవంతంగా చేసిందని వారు తెలిపారు. పాఠ్యాంశాలు, అప్పగింపులపై సానుకూల స్పందనతో విద్యార్థుల నుండి కోర్సు చురుకైన భాగస్వామ్యాన్ని చూపిందని, ఇది మాట్లాడే ఇంగ్లిష్ నైపుణ్యాలలో లోతును తగ్గించడంలో సహాయపడిందని, విద్యార్థుల ఉద్యోగ యోగ్యత, విద్యా పనితీరును పెంచిందని వారు తెలియపరిచారు. లేక్వాష్ ఫౌండేషన్స్ ప్రతినిధులు సుమన్ రవికుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ఇంగ్లిష్ డా. డి. మక్ల, టాస్క్ కోర్డినేటర్, డా. దుర్గా ప్రసాద్, ఐక్యు ఏసి కోర్డినేటర్ డా. మధు ధర్మపురి, డా. పి. విజయలక్ష్మి, సర్టిఫికేట్ కోర్సు కో-ఆర్డినేటర్ డా. శారద, డా. కృష్ణ మోహన్, పి. విద్యాసాగర్, డా. ప్రవీణ్ కుమార్, డా.పి.రమాదేవి, పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండ

## జక్కిడి శివ చరణ్ రెడ్డి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** రేవంత్ రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్య క్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి బిజెపి పార్టీ నుడి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన పోచబోయిన వినోద్ యాదవ్ వారి అనుచరుల ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీ అభివృద్ధికి పాటు పాడాలని అన్నారు. ఈ సంద ర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో బిజెపి పార్టీ పైన నమ్మకం కోల్పోయిన వినోద్ లాంటి యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సరైన మార్గం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు అభినందనలు తెలిపారు. మన్సూరాబాద్ చౌరస్తా నుండి కామినేని వైయస్సార్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన రవి యాదవ్, శంకర్ యాదవ్, వెంకుల యాదవ్, కృష్ణ యాదవ్, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట శ్రావణ్ , బీసీ సెల్ నాయకులు రఘుపతి, సేవాదళ్ నాయకులు గిరి, కేకేసి రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రెడ్డి , జక్కిడి సత్య తేజ రెడ్డి, అఖిల్ రెడ్డి, రాంబాబు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు



**మర్పల్లి ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఇలాంటి క్రీడా పోటీలు ఉపయోగపడతాయని తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై రావూఫ్, మండల విద్యాధి.కారి అంజిలయ్యలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉర్దూ మీడియం పాఠశా లలో క్రీడా పోటీలు నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ క్రీడా పోటీ లో సోమవారంతో ముగిసాయి. ముఖ్యఅతిథిగ పాల్గొన్న మర్పల్లి గ్రామ సర్పంచ్ రామేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పాల్గొని గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎంకు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల టిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ వ్యాపారంలో నష్టాలు

## యువకుడు ఆత్మహత్య



**ఉప్పల్ ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** ఆన్లైన్ వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయిన యువకుడు మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన కాసోజు రవిచంద్ర (29) ఉప్పల్‌లో నివాసం ఉంటూ ఐదేళ్లుగా ఆన్లైన్ ట్రేడింగ్ వ్యాపారం చేస్తున్నాడు. నష్టాల కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన అతను, ఆన్లైన్లో తెప్పించుకున్న ద్రావణం తాగి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నీతి నిజాయితీకి ఆదర్శం జెనసేన పార్టీ

## జెనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జి శంకర్ గౌడ్



**శామీర్ పేట్ , ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** మున్సిపాలిటీ ఎన్నికల్లో జెనసేన పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులకు పవన్ కళ్యాణ్ బంపర్ ఆఫర్ ఇచ్చారని తెలంగాణ జెనసేన ఇంచార్జి శంకర్ గౌడ్ అన్నారు. సోమవారం అలియబాద్ మున్సిపాలిటీ తుర్కపల్లి లో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడు తూ..తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికలో జెనసేన పార్టీ నుండి గెలిచిన వార్డ్ ను జెనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు కేటాయించి అన్ని వార్డ్ ల కంటే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచుతామని హామీ ఇచ్చా రన్నారు. జెనసేన పార్టీ కార్యకర్తలు 100 కు 500 లకు అమ్ముడు పోయేవాళ్ళు కాదన్నారు. అనంతరం పార్టీ అభ్యర్దులకు బిఫార్మ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు,షేక్ ఇబ్రహీం , గణేష్ యాదవ్,మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు పద్మశాలీలకు ప్రతినిధ్యం కల్పించాలి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి2(జనంసాక్షి):** ఉమ్మడి మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో పద్మశాలీల సంఘటిత శక్తిని గుర్తించి రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పద్మశాలి నాయకులకు టికెట్లు ఇవ్వాలని రాజేంద్రనగర్ పద్మశాలి జేఏసీ డిమాండ్ చేసింది. జనబలం, గెలిపించే ఓట్ల సంఖ్య తమవేనని, అందువల్ల పద్మశాలి నాయకత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలదేనని తీర్మానించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో వార్డుల విలీనం, పునర్విభజన నేపథ్యంలో మైలార్ దేవ్‌పల్లి డివిజన్ రెండుగా ఏర్పడుతున్న సందర్భంలో, రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయనగర్‌లో "రాజకీయ చైతన్యం పోటీకి పద్మశాలి సంసిద్ధత" అంశంపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనూహ్య స్పందన లభించింది.సభలో జేఏసీ ప్రతినిధులు హాజరైన వారితో ముఖాముఖి సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలీల్లో రాజకీయ చైతన్యాన్ని మరింత పెంపొందించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. మెజారిటీ ఓటర్లుగా ఉన్న తమ సామాజిక వర్గం నుంచి రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇందుకోసం త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బస్తీల వారీగా సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల్లో క్రియాశీలకంగా ఉన్న పద్మశాలి నాయకులకు ఆయా పార్టీలు స్వతహాగా టికెట్లు



ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వతంత్రులుగా పోటీ చేసి పద్మశాలి శక్తి ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మార్కండేయనగర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు గద్దె క్రిష్ట, ఏర్వ సత్యనారాయణ, కోట జగదీష్, మునగపాటి విష్ణు, విడెం రమేష్, గద్దె యాదగిరి, కోట శ్యామ్ కుమార్,జేఏసీ నాయకులు మునగపాటి వెంకటేష్, సంకూరి జయప్రకాష్, మసున వెంకటేష్, పులిజాల వివేకానంద, బొల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం ఇవ్వలేదు - నేటి ప్రభుత్వం ఇవ్వలేదు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, అద్దె ఇళ్లలో ఉండి అద్దెలు కట్టలేక అప్పుల పాలవుతున్నారని ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలందరికీ డబల్ బెడ్ రూమ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూములు ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి రెండు సంవత్సరాల అవుతున్న నేటికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకుండా కాలం వెళ్ళబుచుతుందని వారు అన్నారు. ఇండ్ల కొరకు ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్డీవో లకు వినతి పత్రాలు ఇచ్చామని వారు తెలిపారు. 2023 - 2024 సంవత్సరా లలో హయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయాల ముందు వేలాది మందితో ధర్నాలు చేసి, వినతి పత్రాలు అందజేశామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నేటికీ ఇంతకాలం గడుస్తున్నా "గత ప్రభుత్వం ఇవ్వలేదు - నేటి ప్రభుత్వం ఇవ్వలేదు". తక్షణమే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సరూర్నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సర్కిల్ కమిటీ సభ్యులు కొత్త గణేష్ గౌడ్, ఎం నరహరి, తిరుమల సంధ్య, రాసూరు బిక్షపతి, భూరెల్లి భాస్కర్, బిట్రా మూర్తి, కాశయ్య, లక్ష్మణ్, రాధమ్మ, గంధం మనోహర్, కట్టా శ్రీనివాస్, ఎం గోపి నాయక్, శివలీల, పద్మ, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకుల గుట్ట,సాయిబాబా కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న

### కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్‌లోని రంగనాయకుల గుట్టలో సీసీ రోడ్ల నిర్మాణానికి దాదాపు 21.00 లక్షలు, సాయిబాబా కాలనీలో దాదాపు 42.50 లక్షల రూపాయల వ్యయంతో మంజూరు కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులు, అధికారులతో కలిసి రోడ్ల లెవెల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 5 సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల మధ్యే ఉండి, ప్రతి సమస్యను ప్రత్యక్షంగా పరిష్కరిస్తూ వచ్చామని వారు తెలిపారు. పదవీకాలం చివరి దశకు వచ్చినప్పటికీ, అభివృద్ధి పనుల్లో ఎక్కడా వెనకడుగు వేయకుండా, చివరి రోజు వరకూ ప్రజల కోసం పని చేయడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజులలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమై, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, కాలనీవాసులకు శాశ్వత ప్రయోజనం కలిగే విధంగా పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు. స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, స్థానిక బీజేపీ నాయకులు కుమార్,స్థానికులు వెంకటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,అరుణ్, బీజేవైఎం నాయకులు ప్రేమ్, కాలనీ అధ్యక్షులు బత్తు రవి, ప్రధాన కార్యదర్శి మహేందర్, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వాన్ని పెంపొందిస్తాయి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని వర్డ్ అండ్ డీడ్ స్కూల్ ఆవరణలో చేసిన సీఎం కప్ టోర్నమెంట్ ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ ఎమ్మార్వో జానకి, ఎంఈఓ శ్రీనివాస్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ టోర్నమెంట్‌లో కోకో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి క్రీడల్లో పాల్గొంటూ విద్యార్థులు తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని వారు సూచించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి, రాష్ట్రానికి పేరు తీసుకొచ్చే క్రీడాకారులుగా విద్యార్థులు ఎదగాలని వారు ఆకాంక్షించారు. హయత్ నగర్ డివిజన్‌లో విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇస్తూ, టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్డ్ అండ్ డీడ్ స్కూల్ ప్రిన్సిపల్ అని ప్రియదర్శిని, హయత్ నగర్ జోనల్ కార్యదర్శి పిడి నిర్మల, పీడీలు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జాంజా నాయక్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అధికారులతో సూర్య నగర్ కాలనీలో పర్యటించిన

### కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్లోని సూర్య నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఎక్స్టెన్షన్ సమస్యపై కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడంతో, జలమండలి అధికారులతో కలిసి సూర్య నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ఎక్స్టెన్షన్ పనులకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి, అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా జలమండలి ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కాలనీవాసులు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, హయత్ నగర్ డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని స్పష్టం వారు చేశారు. అధికారులు వెంటనే సాంకేతిక పరిశీలన పూర్తి చేసి, పనులు త్వరితగతిన ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజావానిలో వినతి

**నిజాంపేట్ ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్‌లో డ్రైనేజీ సమస్య అధికముగా ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా డ్రైనేజ్ మ్యానువల్స్ నుంచి ఓవర్ ఫ్లో అయ్యి రోడ్లపైకి రావటం వల్ల ఆయా రహదారుల్లో నడవటం కష్టంగా ఉందని. ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే ప్రగతి నగర్ లో అనేక రోడ్లు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయి . వాటన్నిటిని ప్యాచ్ వర్క్ చేయవలసిందిగా, కొన్ని రోడ్లు పూర్తిగా కొత్తవి వేయవలసిన అవసరం ఉందని, అలాగే రానున్న వేసవికాలం, వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలని కమిషనర్ దృష్టికి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాచుపల్లి మండల కమిటీ కార్యదర్శి వెంకట రామయ్య మాట్లాడుతూ అనేకసార్లు ప్రగతినగర్ సమస్యల మీద ప్రజావాణిలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యలన్నిటిని పెండింగ్ పెట్టుచు కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఈ





సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ , మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు , వెంకటరాజశీ , కోటేశ్వరరావు , పివిఎన్ రాజు, లక్షముడు , కుమారస్వామి , వెంకట్రావు, స్వామి పాల్గొన్నారు.

## రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్



**ఉప్పల్ ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల వేదిక గా ఉమ్మడి 10 జిల్లాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలను ఘనంగా నిర్వహించారు. సాంకేతిక విద్యామండలి కార్యదర్శి ఏ.పుల్లయ్య, ఉప్పల్ డీసీపీ సురేశ్ కుమార్ హాజరై క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో ఇంటర్నేషనల్ వాలీబాల్ కోచ్ నజియా కరియప్ప, ప్రిన్సిపల్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

